# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 92 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 30-6 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## స్థానిక ఎన్నికలకు
# కాంగ్రెస్ సన్నద్ధం

**గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామంటున్న పార్టీ**

- నియోజకవర్గాల వారీగా మొదలైన సమావేశాలు
- ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం

**క్షేత్రస్థాయిలో కేడర్‌ను అప్రమత్తం చేస్తున్న అధిష్ఠానం**



హైదరాబాద్- జూన్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్) స్థానిక సమరానికి అధికార కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం అవుతోంది. ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా సత్తా చాటి మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఆ మేరకు క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, కార్యకర్తలను పార్టీ పెద్దలు అప్రమత్తం చేస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏఐసీసీ పరిశీలకులు ఎమ్మెల్యేలతో కలిసి సమావేశాలు నిర్వహిస్తున్నారు. 90 శాతానికి పైగా స్థానాల్లో పార్టీ జెండా ఎగురవేయాలని, ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని -మిగతా 2 లో



## జులై 4న పీఏసీ సమావేశం

- అదే రోజు గ్రామస్థాయి నేతలతో బహిరంగసభ
- టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్- రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం జులై 4న గాంధీభవన్‌లో జరుగుతుందని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పీఏసీ సమావేశం అనంతరం పీసీసీ విస్తతస్థాయి సమావేశం ఉంటుందని తెలిపారు. అదే రోజు సాయంత్రం ఎల్బీ స్టేడియంలో -మిగతా 2 లో

# నక్సలిజాన్ని అంతమొందిస్తాం

- ఆయుధాలు పట్టుకున్న వారితో చర్చల్లేవ్
- ఉగ్రదాడులకు మోడీ హయాంలో దీటైన జవాబు
- గతంలో దాడులు చేసినా కాంగ్రెస్ ఏమీ చేయలేదు
- పసుపు బోర్డుతో పాటు ఎక్స్‌పోర్ట్, ఆర్గానిక్ లిమిడెట్ బ్రాంచులు నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తాం
- పసుపుబోర్డు కార్యాలయం ప్రారంభోత్సవంలో కేంద్ర హెూంశాఖమంత్రి అమిత్ షా



నిజామాబాద్ జూన్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్) 'మావోయిస్టులు ఆయుధాలు వదిలేసి జనజీవన స్రవంతిలో కలవాలి. సరెండర్ అయ్యేవారుంటే అవ్వండి. లేకుంటే 2026 వరకు మేమే నక్సలిజాన్ని అంతమొందిస్తాం. ఆయుధాలు పట్టుకున్న వారితో ఎట్టి పరిస్థితుల్లో చర్చల్లేవ్' అని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జాతీయ పసుపుబోర్డు కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. డి.శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన -మిగతా 2 లో



## ఢిల్లీలో కాంగ్రెస్‌తో బీజేపీ కుస్తీ, తెలంగాణలో మాత్రం దోస్తీ

- కాంగ్రెస్ ప్రభుత్వంపై విచారణకు కేంద్రానికి ఏం అడ్డు వస్తుంది..?
- అమిత్ షాను ప్రశ్నించిన కేటీఆర్
- తెలంగాణలోని రేవంత్ సర్కారు.. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఏటీఎంలా మారిపోయింది

హైదరాబాద్ జూన్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్) తెలంగాణలోని రేవంత్ సర్కారు.. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఏటీఎంలా మారిపోయిందని నిజామాబాద్ గడ్డపై తేల్చిచెప్పిన మీరు, మరి కేంద్ర హెూంమంత్రిగా ఎందుకు విచారణకు ఆదేశించడం లేదో -మిగతా 2 లో

# కొనసాగుతున్న గోల్కొండ బోనాల జాతర



**రెండో పూజ ఆదివారం కావడంతో గోల్కొండ కోటకు భక్తుల తాకిడి పెరిగింది**

**గోల్కొండ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి**

హైదరాబాద్,జూన్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్) తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల సందడి మొదలైంది. చారిత్రాత్మక గోల్కొండ కోట లో బోనాల సమర్పణ ప్రారంభమయ్యాయి. దీంతో ఆదివారం తెల్లవారుజామునుంచే భక్తులు గోల్కొండకు చేరుకుని ముక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ సందర్భంగా గోల్కొండ కోట పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. గోల్కొండ బోనాల జాతర ఘనంగా కొనసాగుతోంది. రెండో పూజ ఆదివారం కావడంతో గోల్కొండ కోటకు భక్తుల తాకిడి పెరిగింది. దీంతో గోల్కొండ పరిసర ప్రాంతాలు సందడిగా -మిగతా 2 లో



## ఇసుక మాఫియా ఆగడాలపై
# నిఘా వర్గాల ఫోకస్

- రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక మాఫియా ఆగడాలు
- గుట్టంతా బయటపెట్టిన 'నీలగిరి ఎక్స్ ప్రెస్'
- జీర్ణించుకోలేకపోతున్న బినామీ నాయకులు
- నీలగిరి ఎక్స్ ప్రెస్ ' కథనం తో రంగంలోకి అధికారులు










హైదరాబాద్ జూన్ 29 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పేరుతో ఇసుక అక్రమ రవాణాకు తెరలేపారు వ్యాపారులు,నాయకులు ఈ విషయం పై శనివారం " ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దోపిడీ " అంటూ ఓ కథనం ప్రచురించింది దాని పై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాప్రభుత్వంలో మోసాలకు పాల్పడే వారికి తావు లేదని ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుకను ఉచితంగా ఇస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇసుక దందా సాగిందని, అప్పటి బీఆర్ఎస్ నాయకులు ప్రజల సొమ్మును దోపిడీ చేశారన్నారు. తాను మైనింగ్ శాఖ మంత్రి అయిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని చోట్ల ఇసుక దందా ఆపాలని ఆదేశించానని తెలిపారు. ఎవరు ఇసుక దందా చేసినా ఊరుకునేది లేదని, ఆన్‌లైన్ ద్వారానే ఇసుక సరఫరాకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రతి ఒక్కరు ఇసుక కోసం మీ సేవలో బుక్ చేసుకోవాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు చేయడం డబ్బులకు అమ్ముకోవడం చేస్తే వెంటనే స్థానిక అధికారులకు పిర్యాదు చేయాలని సూచించారు

# స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

(మొదటి తరువాయి)

నిర్ణయించారు.
జిల్లాలో 14 మండలాలు, ఒక మున్సిపల్ కార్పొరేషన్, మూడు మున్సిపాలిటీలు ఉన్నాయి. 266 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం ఏదాదిన్నర క్రితం ముగియగా, మండల, జిల్లా పరిషత్ పాలకవర్గాల పదవీ కాలం ఏడాది క్రితం ముగిసింది. మున్సిపాలిటీల పాలక వర్గాల పదవీ కాలం ఈ ఏడాది జనవరి నెలాఖరులో ముగిసింది. అన్నింటి లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతున్నది. బీసీ రిజర్వేషన్ల వ్యవహారం ఎటూ తేలకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అడుగులు ముందుకు పడడం లేదు. బీసీ కులగుణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి పంపించింది. చట్టపరంగా ఆమోదం పొందకపోయినా పార్టీ పరంగా 42 శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సత్వరమే నిర్వహించాల ని కొందరు మాజీ సర్పంచ్‌లు కోర్టును ఆశ్రయించారు. ఆ మేరకు హైకోర్టు తుది తీర్పును వెలువరించింది. సెప్టెంబరు నెలాఖరు లోపు స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తిచేయాలని ఆదేశించింది. అయితే బీసీలకు రిజర్వేషన్లపై ఎలా ముందుకు పోవాలని ప్రభుత్వం తర్జనభర్జన పడుతున్నది. ఏదీ ఎలా ఉన్నా కోర్టు ఆదేశాల మేరకు మూడునెలల్లో ఎన్నికలు పూర్తికావడం ఖాయంగా కనబడుతున్నది. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు జరిగితే జనరల్ స్థానాల్లో కూడా బీసీలు, ఎస్సీలు పోటీచేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే స్థానిక ఎన్నికల్లో పోటీలో ఉంటున్నామని అంతర్గతంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఆయావర్గాలను కలుస్తూ తమ మద్దతు కావాలని కోరతున్నారు.

**– నియోజకవర్గాల స్థాయి సమావేశాలు..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పది, పదిహేను రోజుల్లో రిజర్వేషన్ల విషయమై తేల్చి వరుసగా ఆయా ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నది. ఈక్రమంలో తమ పార్టీ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలను అప్రమత్తం చేస్తున్నది. నియోజకవర్గాల స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ సన్నద్ధం చేస్తున్నారు. ఆదివారం పెద్దపల్లి నియోజకవర్గస్థాయి సమావేశాలు జరిగాయి. ముందుగా ఏ ఎన్నికలు జరిగినా అందుకు సంసిద్ధంగా ఉండాలని పార్టీ కోసం పనిచేసే వారికి, గెలుపు గుర్రాలకే పార్టీ టికెట్లు ఇస్తుందని, ఈ పర్యాయమే గాకుండా మరో ఐదేళ్లు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని చెబుతున్నారు. ఈ స్థానిక సంస్థల్లో 90 శాతం స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని చెబుతున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోయేలా అధిష్ఠానం పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీ క్యాడర్‌ను అప్రమత్తం చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల వ్యూహాలు, ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టి స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటితేనే మూడున్నరేళ్ల తర్వాత జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి రాగలుగుతుందని పార్టీ నాయకులు క్యాడర్‌కు దిశానిర్దేశం చేస్తున్నారు. స్థానికసంస్థల ఎన్నికలు మూడు నెలల్లోగా పూర్తికావడం ఖాయం అని తేలిపోవడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం అవుతున్నారు. పార్టీ టిక్కెట్ల కోసం ఎమ్మెల్యేలను కాకా పడుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు అయిన తర్వాత, ఆ రిజర్వేషన్లను బట్టి అభ్యర్థులను ఖరారు చేయనున్నారు.

# జులై 4న పీఏసీ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామస్థాయి నేతలతో భహిరంగ సభ నిర్వహించనున్నట్టు వెల్లడించారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కమిటీ మీటింగ్‌లో బాగంగా నిర్వహిస్తున్న ఈ సభకు 15 వేల మంది హాజరుకానున్నారని తెలిపారు. వరంగల్ నేతలు వ్యవహారాలలో క్రమశిక్షణ కమిటీ చర్యలు తీసుకుంటుందన్నారు. జీవితాంతం లౌకికవాదిగా బతికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను ఒప్పుకోని డీఎస్ విగ్రహాన్ని బీజేపీ నాయకునితో ఆవిష్కరిస్తే ఆయన ఆత్మ క్షోభిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్ విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించిందనీ, అయినా కాంగ్రెస్ నాయకులెవరికీ ఆహ్వానం లేదని తెలిపారు. డీఎస్ ఏనాడు బీజేపీలో లేరనీ, కొన్ని కారణాల వల్ల ఆయన బీఆర్ఎస్‌లో చేరారని గుర్తుచేశారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గానికి ఎప్పుడు ఉప ఎన్నిక జరిగినా కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని గుర్తిస్తామని తెలిపారు. మాజీ మంత్రి, దివగంత నేత ముఖేశ్ గౌడ్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కొత్తగా నియమించబడిన టీపీసీసీ ఉపాధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు పని విభజన చేస్తూ ఆయన ఆదేశాలు జారీ చేశారు.

# కొనసాగుతున్న గోల్కొండ బోనాల జాతర

(మొదటి పేజీ తరువాయి)

మారాయి.

**– భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు..**

సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోతురాజుల విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో గోల్కొండలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఈ నెల 26వ తేదీ గురువారం నుంచి ఆషాడ మాస బోనాల ఉత్సవాలు మొదలయ్యాయి. గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి తొలిబోనం సమర్పించడంతో బోనాల జాతర మొదలైంది. ప్రతి గురు, ఆదివారాల్లో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించనున్నారు. అమ్మవార్లకు 9 పూజలతో గోల్కొండ బోనాలు జరుగుతాయి. గోల్కొండ కోటలో నెలరోజుల పాటు బోనాల ఉత్సవాలు జరగనున్నాయి. గోల్కొండ కోటాలో మొదలైన బోనాలు జులై 24న తిరిగి గోల్కొండ కోటలో వేడుకలు ముగియనున్నాయి.

**– లష్కర్ బోనాల జాతరకు అంకురార్పణ..**

కాగా తెలంగాణ ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే లష్కర్ బోనాల జాతరకు ఆదివారం అంకురార్పణ జరగనుంది. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ బోనాల జాతరలో తొలి ఘట్టమైన అమ్మవారి ఘటం ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి, ఆలయ ఫ్యామిలీ ట్రస్టు చైర్మన్ సురిటి రామేశ్వర్, కామేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారి ఆభరణాలను అప్పగించడం ద్వారా ఘటం ఎదుర్కోలు ప్రారంభమవుతుందన్నారు. వచ్చే నెల 13వ తేదీన బోనాలు జరుగుతాయని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, పూజలు చేస్తారని వారు తెలిపారు. 14న ఉదయం 8.30 గంటలకు రంగం (భవిష్యవాణి) కార్యక్రమం జరుగుతుందని వివరించారు.

# నక్సలిజాన్ని అంతమొందిస్తాం

(మొదటి తరువాయి)

రైతు సమ్మేళనం సభలో ఆయన మాట్లాడారు.
2014 కంటే ముందు ఉగ్రవాదులు దేశంలోకి చొరబడి మనవారిని కాల్చి వెళ్లిపోతుండేవారని.. ఎవరూ స్పందించేవారు కాదన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక ఉగ్రదాడులకు దీటైన జవాబు ఇస్తున్నామని తెలిపారు. వారు 'ఉరి'లో అటాక్ చేస్తే సర్జికల్ స్ట్రైక్ చేశామని, పుల్వామాలో ఎయిర్‌స్ట్రైక్‌తో, పహల్గాంలో ఆపరేషన్ సిందూర్‌తో నేరుగా ఉగ్రస్థావరాలనే మట్టుబెట్టామని తెలిపారు. ఈ దాడులతో మన బలమెంతో పాకిస్తాన్‌కు, ప్రపంచానికి తెలిసిందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక సురక్షిత భారత్ కోసం సంకల్పించారని, అందుకే అటు ఉగ్రవాదంతో పాటు నక్సలిజాన్ని అంతం చేస్తున్నామని తెలిపారు. ఆదివాసుల అభివృద్ధిని అడ్డుకుంటూ వారి మరణాలకు కారణమవుతున్న మావోయిస్టులను అంతం చేద్దామా.. వద్దా.. అని సభాసదులను ఉద్దేశించి అడిగారు. వారిని చంపొద్దని తెలంగాణ నుంచి కొందరు అంటున్నారని, మావోయిస్టులు అటు పోలీసులను, ఇటు అమాయకులైన ఆదివాసులను చంపుతున్నారని, వారి కుటుంబాలకు ఏం జవాబు చెప్తారని ప్రశ్నించారు. ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధికి ఆటంకం కల్పిస్తున్న మావోయిస్టులను 2026 కల్లా అంతమొందించడమే తమ లక్ష్యమన్నారు. ఇప్పటి వరకు 10 వేల మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు.

ఢిల్లీ కాంగ్రెస్‌కు ఏటీఎంగా తెలంగాణ


గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక పనుల్లో కమీషన్ దందా నడిపిందని, కాళేశ్వరం పనుల్లో అనేక అవకతవకలకు పాల్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వారిపై ఏమైనా చర్యలు తీసుకుందా అని అమిత్ షా ప్రశ్నించారు. తెలంగాణను గతంలో కేసీఆర్ కుటుంబం ఏటీఎంగా వాడుకుందని.. ప్రస్తుతం కాంగ్రెస్.. ఢిల్లీకి ఏటీఎంగా మార్చుకుందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు.

ఎక్స్‌పోర్ట్, ఆర్గానిక్ లిమిటెడ్ బ్రాంచులు ఇక్కడే..

40 ఏండ్ల పసుపు రైతుల కలను సాకారం చేసేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మోడీ ఏదైతే చెప్తారో అది ఆచరణలో చేసి చూపిస్తారన్నారు. అధిక విస్తీర్ణంలో పసుపు పండించే నిజామాబాద్ జిల్లాలో బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు, ఇదే జిల్లాకు చెందిన రైతుబిడ్డ పల్లె గంగారెడ్డిని బోర్డు చైర్మన్‌గా నియమించామని తెలిపారు. పసుపు బోర్డుతో పాటు భారత్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్, ఆర్గానికి లిమిటెడ్ బ్రాంచీలు సైతం ఇక్కడే ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. అమెరికా, కెనడా, యూరప్ లాంటి ప్రపంచ దేశాలకు పసుపును ఎగుమతులు చేసి రైతుల ఆదాయం పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజరు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగారెడ్డి, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేశ్‌రెడ్డి, డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ టి.వినరు కృష్ణారెడ్డి, పసుపు బోర్డు వైస్ చైర్మెన్ భవాని, ఇతర ఉన్నతాధికారులు, కార్పొరేషన్ల చైర్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పందం ఉల్లంఘిస్తే తడాఖా చూపిస్తాం

## ఇజ్రాయిల్‌కు ఇరాన్ హెచ్చరిక



**టెహరాన్ జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కాల్పుల విరమణ ఒప్పందం పాటించడంలో ఇజ్రాయిల్ నిబద్ధతపై పలు అనుమానాలు ఉన్నాయని ఇరాన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దుల్ రహీం మౌసావి అన్నారు. ఆ దేశం ఒప్పందాన్ని ఉల్లంఘించి మరోసారి దాడులు చేస్తే, ధీటుగా బదులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సౌదీ అరేబియా రక్షణశాఖ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్‌తో ఆదివారం జరిగిన భేటీ సందర్భంగా మౌసావి ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఇప్పటి వరకు యుద్ధం ప్రారంభించలేదనీ, కేవలం ఇజ్రాయిల్ దాడులకు పూర్తి స్థాయిలో ప్రతిస్పందించామని అన్నారు. ఈ విషయాన్ని ఇరాన్ అధికారిక మీడియా సంస్థ తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి ఆ ఒప్పందాన్ని ఇరు దేశాలు పాటిస్తున్నా, పరస్పర అనుమానాలు, ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి

# ఢిల్లీలో కాంగ్రెస్‌తో బీజేపీ కుస్తీ, తెలంగాణలో మాత్రం దోస్తీ

(మొదటి తరువాయి)

చెప్పగలరా..? అని అమిత్ షాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. కేంద్ర అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీతో.. అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వంపై విచారణ జరపడానికి కేంద్రానికి ఏం అడ్డు వస్తుందో తెలంగాణ ప్రజలకు వివరించగలరా..? అని అడిగారు.ఢిల్లీలో కాంగ్రెస్‌తో బీజేపీ కుస్తీ, తెలంగాణలో మాత్రం దోస్తీ అన్నట్టుగా సాగుతున్న కుమ్మక్కు రాజకీయాల వల్లే రేవంత్‌ను వెనకేసుకొస్తున్నారనే ఆరోపణలకు సమాధానం ఉందా..? తెలంగాణ ప్రజల గొంతుకై నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్‌ను ఒంటరిగా ఎదుర్కోలేక, రేవంత్‌ను బీజేపీ పావుగా వాడుకుంటున్న మాట వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. గతంలో దేశ ప్రధాని మోదీ వచ్చినప్పుడు, ఏకంగా రాహుల్–రేవంత్ కలిసి ఆర్ఆర్ టాక్స్ పేరిట దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు కానీ దర్యాప్తునకు మాత్రం నేటికీ ఆదేశించలేదు. దేశ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి హోదాలో మీరు తెలంగాణకు వచ్చి కేవలం సీఎంపై అవినీతి ఆరోపణలు చేస్తే సరిపోతుందా..? పట్టపగలు ప్రజాధనం లూటీ చేస్తూ ఢిల్లీకి మూటలు పంపుతున్న కాంగ్రెస్ సీఎం అక్రమాలకు కేంద్ర అడ్డుకట్ట వేయలేదా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు కేటీఆర్. మరోవైపు.. ధాన్యం దిగుబడిలో పంజాబ్‌నే తలదన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానానికి తెలంగాణ ఎదగడంలో కీలకపాత్ర పోషించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లడం అత్యంత దురదృష్టకరం. ఎనిమిది మంది ఎంపీలను గెలిపించినా, ఇద్దరు కేంద్రమంత్రులున్నా, తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా, కనీసం ఒక్క ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి ఉన్నత విద్యాసంస్థలు మంజూరు చేయకుండా బీజేపీ చేస్తున్న అన్యాయాన్ని నాలుగు కోట్ల ప్రజలు నిత్యం గమనిస్తూనే ఉన్నారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా.. పేరుకు పసుపు బోర్డు పెట్టి రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేంటి ? కనీసం సొంత భవనం కూడా కట్టకుండా.. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ గారు నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పసుపు బోర్డు ఆఫీసును ప్రారంభించడం సమంజసమేనా..? అసలు ఒక్క పసుపు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం సబబేనా? ఈ జనవరి 14న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఢిల్లీ నుంచి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ వర్చువల్‌గా పసుపు బోర్డును ప్రారంభించేశారు. మరోసారి మీరు ఇవాళ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ప్రయోజనమేంటి..? అని కేటీఆర్ నిలదీశారు.

# జనగణనలో తొలిదశ ఖరారు

**న్యూఢిల్లీ జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జనగణన – 2026లో తొలి దశకు షెడ్యూలు ఖరారైంది. రెండు దశలుగా చేపట్టే జనాభా లెక్కల సేకరణలో తొలి దశగా గృహాల గుర్తింపు, ఆస్తుల వివరాలను (హౌస్ లిస్టింగ్) గణింపు చేస్తారు. ఆ తర్వాత ఇంటింటికి వెళ్లి జనాభా వివరాలు సేకరిస్తారు. గృహాల గుర్తింపు (హౌస్ లిస్టింగ్) కార్యకలాపాలు 2026 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమవుతాయని భారత జనాభా లెక్కల కమిషనర్, రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజరు కుమార్ నారాయణ్ తెలిపారు. ఈ



మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. పర్యవేక్షకులు, గణకుల నియామకాలు రాష్ట్రాలు, జిల్లా పరిపాలన సహకారంతో జరుగుతుందని వెల్లడించారు. జనగణనతో పాటు కుల గణన కూడా జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటనలో తెలిపింది. జనగణన కార్యకలాపాల కోసం 34 లక్షలకు పైగా గణకులు, పర్యవేక్షకులు, సుమారు 1.3 లక్షల జనాభా గణన కార్యకర్తలను నియమించనున్నారు.

# పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## వారాహి హెూమంలో పాల్గొన్న మాజీ మేయర్ సునీల్ రావు



**కరీంనగర్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**

శ్రీ శ్రీ బాలత్రిపుర సుందరి శక్తి పీఠం ఆధ్వర్యంలో దేవుళ్ళపురి కాలనీలోని వారాహి త్రిశక్తి ఆలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన చండీ, వారాహి హెూమాలలో బీజేపీ నాయకులు, మాజీ మేయర్ వై. సునీల్ రావు ప్రత్యేకంగా పాల్గొన్నారు. వేదోచ్చారణల మధ్య ఘనంగా జరిగిన హెూమ కార్యక్రమంలో స్వాములు శివ కుమార్ శర్మ, రాజిరెడ్డి, రాజ్ ప్రభాకర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## 59వ డివిజన్‌లో మోదీ ప్రసంగ వీక్షణ



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ప్రధాని నరేంద్ర మోదీ 123వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని 59వ డివిజన్‌లోని 164 బూత్‌లో బీజేపీ నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా వీక్షించారు. బూత్ అధ్యక్షురాలు పెద్ది లావణ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ నేతలు రెడ్డెడ్డి శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 162, 166వ బూత్ నేతలు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## 81.29 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ



**ఎండపెల్లి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండల కేంద్రంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వెల్గటూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు రూ.54 లక్షల విలువైన 54 కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు, రూ.27.29 లక్షల విలువైన 92 సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.

## హనుమాన్ ఆలయానికి బోర్‌వెల్ మంజూరు

– ఎంపీ బండి సంజయ్‌కు కృతజ్ఞతలు





**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

విద్యారణ్యపురి రోడ్ నెం.3 లో నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయానికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కరీంనగర్ ఎంపీ, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే స్పందించారు. ఆలయ కమిటీ అభ్యర్థన మేరకు ఎంపీ నిధుల ద్వారా బోర్ వెల్ మంజూరు చేసి వేగంగా వేయించారు. ఈ సందర్భంగా 2వ డివిజన్ ప్రజలు కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక అవసరాలను గుర్తించి త్వరితగతిన స్పందించిన బండి సంజయ్ సేవా దృక్పథాన్ని ప్రశంసించారు.


## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హెలెన్ కెల్లర్ వారోత్సవాలు



**ఆమనగల్లు, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జూలై 1 నుంచి 8వ తేదీ వరకు హెలెన్ కెల్లర్ వారోత్సవాలను పురస్కరించుకుని ఆమనగల్లు లయన్స్ క్లబ్ పలు సేవా కార్యక్రమాలను నిర్వహించనుంది. క్లబ్ అధ్యక్షుడు కే. గోవర్ధన్ రెడ్డి విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు. కంటి, మధుమేహ పరీక్షలు, రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ, డాక్టర్లకు సన్మానం వంటి కార్యక్రమాలు ఈ వారంలో చేపట్టనున్నామని పేర్కొన్నారు. హెలెన్ కెల్లర్ జీవితం వికలాంగులకు స్ఫూర్తిగా నిలుస్తుందని వారు గుర్తుచేశారు. క్లబ్ కార్యదర్శి గంప శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో కళ్యాణ లక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**గొల్లపల్లి, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 46 కళ్యాణ లక్ష్మీ చెక్కులు, 117 సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 80.58 లక్షల విలువైన ఈ చెక్కులను అర్హులైన పేద కుటుంబాలకు అందజేశారు. అధికారులతో పాటు స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యానగర్లో మన్ కీ బాత్

బీజేపీ శ్రేణుల ఉత్సాహం



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

17వ డివిజన్ విద్యానగర్లో బూత్ అధ్యక్షుడు శీతాల రమేష్ చంద్ర ఆధ్వర్యంలో మన్ కీ బాత్ 123వ ఎపిసోడ్ నిర్వహించారు. బండ రాకేష్, చంద్రగిరి వేణు, మొగిలి లక్ష్మణ్, బొంగోని పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మరియు శ్రీరాములు అందెల



**బాలాపూర్ జూన్ 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మోదీ అంతర్జాతీయ యోగా దినోత్సవ విశేషాలను దేశ ప్రజలతో పంచుకున్నారు...ప్రపంచ దేశాల్లో యోగా ప్రదర్శనలు జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ గిరిజన బిడ్డలు స్వయం సహాయక బృందంగా ఏర్పడి చిరుధాన్యాలతో బిస్కెట్లు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని...వీరి విజయం దేశంలో ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మా రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, దడిగ శంకర్, గూడెపు ఇంద్రసేన, బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు లాలా సందీప్, రేసు నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వినయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు



**రంగారెడ్డి జూన్ 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ కాంగ్రెస్ సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ పూంజల వినయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కిసాన్ కాంగ్రెస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గోల్లూరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు తిరుమల సుధాకర్, బుడుగు రాఘవేందర్,రవీందర్ నాయక్,క్రిష్ణ పాల్గొన్నారు.

## బీజేపీ అధ్యక్ష పదవికి తల్లోజు ఆచారిని ఎంపిక చేయండి

– రవి రాథోడ్



**ఆమనగల్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి తల్లోజు ఆచారిని ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ ఆమనగల్ మున్సిపాలిటీలో సమావేశం నిర్వహించారు. పార్టీకి నిస్వార్థంగా అంకితమైన నేతగా, బీసీ కమీషన్‌లో విజయవంతంగా సేవలందించిన వ్యక్తిగా ఆయనకు అధికారం ఇవ్వాలని బీజేవైఎం నేత రవి రాథోడ్ విజ్ఞప్తి చేశారు.

## చైతన్య యూత్ క్లబ్‌లో మన్ కీ బాత్ వీక్షణ


పాల్గొన్న మాజీ మేయర్ సునీల్ రావు



**కరీంనగర్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించిన మన్ కీ బాత్ (మనసులో మాట) 123వ ఎపిసోడ్‌ను 33వ డివిజన్ (42 న్యూ) పరిధిలోని చైతన్య యూత్ క్లబ్‌లో ఉత్సాహంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యువకులు, సీనియర్ సిటిజన్లు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సునీల్ రావు ప్రత్యేక అతిథిగా హాజరై, మోదీ గారి సందేశాన్ని దృఢంగా ప్రజల ముందు ఉంచారు. దేశాభివృద్ధి, సామాజిక పునర్నిర్మాణం దిశగా ప్రధానమంత్రిత్వంలోని పౌర సంబంధ అంశాలు ఎంతగానో ప్రభావితం చేస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



హుజురాబాద్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బోర్నపల్లి అహల్యానగర్‌లోని 23వ బూత్‌లో జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వీక్షించారు. బూత్ అధ్యక్షుడు నాంపల్లి సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన స్థానిక బీజేపీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగాడి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ప్రసంగంలో ట్రకోమా నుండి దేశం విముక్తి పొందిన విషయంతోపాటు, జల్ జీవన్ మిషన్ ప్రాధాన్యత, సామాజిక భద్రతా పథకాల ప్రయోజనాలు, యోగా డే విజయవంతం, ఎమర్జెన్సీ చీకటి రోజులు, భద్రాచలం మహిళల మిల్లెట్ ఉత్పత్తులపై కీలకాంశాలు ప్రస్తావించారని వివరించారు. కార్యక్రమంలో తూర్పాటి రాజు, రావుల వేణు శక్తి, అంకటి వాసు, బోరగాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థుల సత్కార సభ



జమ్మికుంట, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ 2000%-%01 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు నూతనంగా మిలిన జ్ఞాపకాల మధ్య తమ పాఠశాల విద్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారు ఇప్పటికీ అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ లాంటి దేశాల్లో స్థిరపడ్డప్పటికీ, పాఠశాలే తమ నైపుణ్యాలకు పునాది అన్నారు. ఈ సందర్భంగా వారు తమ గురువులకు పూల మొక్కలు అందించి ప్రత్యేకంగా సత్కరించారు. “ఈ విద్యాలయంలో నేర్చుకున్న విలువలు జీవితాన్ని మలిచాయి,” అని వారు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ అధ్యక్షులు ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, పూర్వాచార్యులు బుర్ర శివయ్య, చెరుకు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్, సీఎన్‌జీ ఆటోలకు అనుమతిపై మంత్రి పొన్నంకి కృతజ్ఞతలు తెలిపిన కార్మిక సంఘాలు



హైదరాబాద్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఓఆర్ఆర్ లోపల ఎలక్ట్రిక్, సీఎన్‌జీ, ఎల్పీజీ ఆధారిత ఆటోరిక్షాలకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం నిర్ణయానికి కృతజ్ఞతగా ఐఎన్టీయూసీ కార్మిక సంఘాలు, ఆటో యూనియన్లు మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆదివారం కలిశాయి. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 65 వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మరింత బలపడుతున్నాయని సంఘాల ప్రతినిధులు తెలిపారు. మంత్రి ప్రభాకర్ జనహితం దృష్టిలో ఉంచుకొని తీసుకున్న ఈ నిర్ణయం ఆటోరిక్షా వాహకులకు ఊరటనిస్తూ మన్ననలు పొందుతోంది.

## గోపాల మిత్రల సమస్యలపై మంత్రులతో చర్చ



హైదరాబాద్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మినిస్టర్ క్వార్టర్స్‌లో పశుసంవర్ధక మంత్రి వాకిటి శ్రీహరిని మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి గోపాల మిత్రలు కలిశారు. సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి శ్రీహరి హామీ ఇచ్చారు.

## 4 ట్రిలియన్ ఎకానమీకి పీవీ పాలనే పునాది: మంత్రి గడ్డం వివేక్



హైదరాబాద్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని కింగ్ కోఠిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “భారత్ ఆర్థిక ప్రగతికి పీవీ గారి 1991 ఆర్థిక సంస్కరణలు బలమైన పునాది,” అని పేర్కొన్నారు. యువత పీవీ రచనలను చదివి ఆయన ఆలోచనా శైలిని తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో సేవాసంస్థల ప్రతినిధులు, యువత, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానేరు లయన్స్ క్లబ్‌కి కొత్త కార్యవర్గం



కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మానేరు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముత్యం శంకర్ గౌడ్ అధ్యక్షుడిగా, జిల్లా కృష్ణ (సెక్రటరీ), సంద రాజశేఖర్ (ఖజానాదారు), వసీధర్ రెడ్డి, దేవసాని సంపత్ కుమార్, వరాల జగన్ (ఉపాధ్యక్షులు), పెద్ది శరత్ కుమార్ (జాయింట్ సెక్రటరీ)గా ఎన్నికయ్యారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో లయన్ సింహరాజు కోదండరాం, మల్టిపుల్ చైర్మన్ హనుమాన్ల రాజిరెడ్డి, లయన్స్ పెద్దలు పాల్గొన్నారు.

## ఓదెలలో చెక్కుల పంపిణీ

### రైతులకు భరోసా, పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పెద్దపల్లి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఓదెలలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో 235 మందికి రేషన్ కార్డులు, 27 మంది పేద మహిళలకు 27.03 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 52 మందికి 19.70 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. జిలకుంట గ్రామంలో 10 లక్షలతో రూపాయల. సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, “9 రోజుల్లో రైతు ఖాతాల్లో 9000 కోట్లు జమ, 21 వేల కోట్ల రుణమాఫీ, బియ్యంపై 500 బోనస్, ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, ఇంటి మంజూరు వంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది” అని తెలిపారు.

## తుల్జాభవాని దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందజేసిన సుంకిరెడ్డి



కడ్తాల్, జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కడ్తాల్ మండలం కాన్గుబావి తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ తుల్జాభవాని అమ్మవారి ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు దోహద పడుతుందని వారన్నారు. కార్యక్రమంలో కాంగ్రేస్ సీనియర్ నాయకులు బిక్యా నాయక్,మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, బిక్య నాయక్, నర్సింగ్ , దేవుల, ఫౌండేషన్ సభ్యులు రఘు, తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు = అమ్మ
## చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

“ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!”
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## గృహ నిర్మాణ కార్మిక సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు



కరీంనగర్, జూన్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రేకుర్తిలోని పుష్పవల్లి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కరీంనగర్ జిల్లా గృహ నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బీజేపీ నాయకుడు, మాజీ మేయర్ వై. సునీల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, కార్మిక సంక్షేమం కోసం సంఘం నిరంతరంగా కార్యాచరణ చేయాలని ఆకాంక్షించారు. కార్మికుల హక్కుల సాధనలో నాయకత్వ బలంగా నిలవాలని ఆయన సూచించారు.

## మీడియా మీద దాడులు చేయడం తగదు

### - నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి
### -కడ్తాల్ జర్నలిస్ట్ సంఘము మండల అధ్యక్షుడు రామకృష్ణ



కడ్తాల్, జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):
తెలుగురాష్ట్రాల్లో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ విషయంలో వార్తలు ప్రచురిస్తున్నారని అక్కసుతోనే బిఆర్ఎస్ శ్రేణులు మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై దాడులు చేయడం తీవ్రంగా కండిస్తున్నట్లు కడ్తాల్ మండల జర్నలిస్ట్ సంఘము మండల అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. మీడియా చానళు ు ప్రచురించే వార్త కథనాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ప్రజాస్వామ్యంలో స్పందించి తీరు ఇది కాదని, తమపై వచ్చిన ఆరోపణలను మీడియా ముఖంగా ఖండించడం లేదంటే న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి ఉంటుంది.. కానీ మీడియా సంస్థలపై దాడికి పాల్పడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆదివారం అయన కడ్తాల్ పట్టణంలో మాట్లాడుతూ మీడియాపై దాడులు చేయడం అత్యంత హేనీయమని విమర్శించారు. రాష్టంలో మహా న్యూస్ పై జరిగిన దాడులను జర్నలిస్టులు నిరసన చేస్తున్న పరిస్థితి ఉందన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరు

**-రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**
**-ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా తృతీయ మహాసభ**
**-వనపర్తి జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు**




**వనపర్తి,జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ఆదివారం వనపర్తిలోని రెడ్డి సేవా భవనంలోని తపస్విని కిడ్స్ ప్లే స్కూల్ లో టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జర్నలిస్టులకు

**అండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్**

టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు. అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని, ఈ నేపథ్యంలో అవగాహన లోపంతో ఫెడరేషన్ పై కొందరు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంతపాడితే.. ప్రస్తుత ప్రభుత్వానికి మరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతానికి చేస్తున్న జిల్లా నాయకులను మామిడి సోమయ్య ఈ సందర్భంగా అభినందించారు.ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ... రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ...**

జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని, జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్ల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు అంబటి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, జోగులాంబ-గద్వాల జిల్లా అధ్యక్షుడు గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడుగా అంబటి స్వామి, ఉపాధ్యక్షులుగా శివన్న యాదవ్, కుమారస్వామి నాయుడు, దేగ శేఖర్, జే.పర్వతాలు, బండి రాజు, బాల ముకుందం, కార్యదర్శిగా రామకృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా శేఖర్, చెన్నయ్య, బాలరాజు, నాగభూషణం, కోశాధికారిగా పవన్ కుమార్, ఆర్గనైజన్ కార్యదర్శి విష్ణువర్దన్ సాగర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, శివశంకర్, ముజీబ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఉస్సేన్, నిరంజన్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడిగా సహదేవ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.

# మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా సర్దార్ పుటం పురుషోత్తమ రావు

**-ప్రధాన కార్యదర్శిగా పెద్ది పెంటయ్య,**
**-కోశాధికారిగా కంచె సత్యనారాయణ ఎన్నిక...**
**-చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ గా వ్యవహరించిన సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ...**





**హైదరాబాద్, జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు ఉత్సాహభరిత వాతావరణంలో సజావుగా, పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగాయి. హైదరాబాద్ జలవిహార్ ప్రాంగణంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం అత్యున్నత నిర్ణాయక మండలి అయిన అపెక్స్ కౌన్సిల్ ఆధ్వర్యాన నియమింపబడిన కమిషన్ ఈ ఎన్నికలను ప్రజాస్వామిక పద్ధతిలో, అందరికి ఆమోదయోగ్యంగా జరిపించడం జరిగింది. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా సర్ధార్ పుటం పురుషోత్తమ రావు పటేల్, ప్రధాన కార్యదర్శిగా పెద్ది పెంటయ్య పటేల్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా కంచె సత్యనారాయణ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఎన్నికల ప్రధానాధికారిగా ఐపీఎస్ మాజీ అధికారి జే.డీ.లక్ష్మీనారాయణ, ఆయనతో పాటు ఐఆర్ఎస్ రిటైర్డ్ అధికారి మంగపతిబాబు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఎర్రా నాగేంద్రబాబు, న్యాయ సలహాదారులు సీనియర్ అడ్వకేట్లు ఊసా రఘు, లవంగాల అనిల్ వ్యవహరించారు. సంఘం అధ్యక్షులుగా పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శిగా పెంటయ్య, కోశాధికారి సత్యనారాయణల చేత ఎన్నికల ప్రధానాధికారి లక్ష్మీనారాయణ ప్రమాణం చేయించి, పత్రాలు అందజేశారు. సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులుగా వేణుగోపాల్ పటేల్, డాక్టర్ జే.ఏన్.వెంకట్ పటేల్,చల్లా హరిశంకర్ పటేల్, మహిళా విభాగం అధ్యక్షురాలుగా బండి పద్మక్క పటేల్ ను అపెక్స్ కౌన్సిల్ నియమించి, వారికి పత్రాలు అందజేయడం జరిగింది. ఎన్నికైన, నియమితులైన వారిని పలువురు శాలువాలతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.


# శ్రీ శివాంజనేయస్వామి దేవాలయానికి రూ. 50లక్షల నిధులు మంజూరు పట్ల పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వనపర్తి,జూన్ 29( నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డు నర్సింగాయిపల్లి శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వం రూ.50 లక్షల నిధులు మంజూరు పట్ల ఆదివారం కాలనీ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సీఎం.రేవంత్ రెడ్డి,దేవాదాయశాఖ మంత్రి.కొండా సురేఖ,వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నర్సింగాయపల్లి దేవాలయానికి రూ.50 లక్షలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ,స్థానిక మాజీ కౌన్సిలర్ పరశురాంలు అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



తెలిపారు.మెయిన్ రోడ్డుకు దేవాలయం ఉండడం పెద్ద ఎత్తున ఈ దేవాలయానికి భక్తులు భవిష్యత్తులో వస్తారని, ఆశించి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, ప్రకాష్, శివాంజనేయ స్వామి టెంపుల్ అధ్యక్షులు రుక్మా రెడ్డి, వడ్డే రాజు,వెంకట స్వామి, మహేష్, దశరథం, వసీం,ఈశ్వర్, బొప్పల రాములు, శివ కుమార్, శ్రీరాములు, శ్రీకాంత్ కాలనీ ప్రజలు పాల్గొని పాల్గొన్నారు.


# మైసిగండి మైసమ్మను దర్శించుకున్న మధు యాష్కీ గౌడ్



**కడ్తాల్, జూన్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో మైసమ్మ దేవాలయాన్ని ఆదివారం టి పిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మధు యాష్కీ గౌడ్ కి ఆలయ ఇఓ స్నేహ లత ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సన్మానించి అమ్మవారి ఆశీస్సులు అందించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మాదారం యాదగిరి, చంద్రయ్య, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే కేటీఆర్ పై దుష్ప్రచారం

**- కేటీఆర్ ప్రతిష్టను దెబ్బ తీసేలా ఆందోళన**
**పేపర్లు, టీవీల్లో పచ్చి అబద్ధాలు**
**-గ్రీన్ ఇండియా చాలెంజ్ హరిత సేన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వి రాజ్**



**చేవెళ్ల,జూన్ 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల గ్రీన్ ఇండియా చాలెంజ్ హరితసేన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ....

-ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొన్ని రోజుల నుంచి తప్పుడు కథనాలు మహాటీవీ వార్తలు ప్రసారం చేస్తున్నదని ఆరోపించారు..

-ఒక మీడియా ఛానల్,యూట్యూబ్ ఛానల్, నీచతి నీచమైన స్థాయికి దిగజారి, మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కుటుంబ సభ్యులపైన అసభ్యకరమైన, వ్యక్తిగత దాడులను ప్రసారం చేస్తూ, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతు రాజకీయ అజెండాను ముందుకు తీసుకుని వెలుతుందన్నారు.. ఆరు గ్యారెంటీల అమలు, 420 హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు రేవంత్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తోందన్నారు.

# ఉద్యమ గాయకుడికి లావణ్య జగన్ ఘన నివాళి



**తుక్కుగూడ, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తుక్కుగూడ మున్సిపాలిటీలో తెలంగాణ గాయకుడు సాయి చందుకు ఘన నివాళి అర్పించారు బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్, మహిళా ఉద్యమ నాయకురాలు లావణ్య జగన్. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని ఆమె పేర్కొంది. “జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ అన్ని కార్యక్రమాల్లో ముందుండే సాయి చందు తన పాటలతో ఉద్యమానికి స్ఫూర్తిని నూరిపోశారు” అని తెలిపారు.

# ఆరె బైండ్ల కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ



**అచ్చంపేట, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అచ్చంపేట పట్టణ 7వ వార్డులో నిర్మించనున్న ఆరె బైండ్ల కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదివారం భూమిపూజ నిర్వహించారు. అదే భూమిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కూడా చేపట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బాబా, గౌరీ శంకర్, ఖాదర్, రాములు, కాంగ్రెస్ నాయకులు అంతటి మల్లేష్, గోపాల్ రెడ్డి, రామనాథం, రాఘవులు, చింతల రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ కార్యాలయం దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ




అచ్చంపేట, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

మహా న్యూస్ హెడ్ ఆఫీస్‌పై జరిగిన దాడిని కాంగ్రెస్ పిసిసి ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తీవ్రంగా ఖండించారు. "ఈ దాడి ప్రజాస్వామ్యాన్ని భంగపెట్టే హేయ చర్య," అని పేర్కొన్న ఆయన, దాడికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. పత్రికా స్వేచ్ఛపై జరుగుతున్న దాడులు మౌలిక హక్కులకు భంగం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "మీడియా కథనాలపై అభ్యంతరాలుంటే చట్టబద్ధంగా స్పందించాలి కానీ దాడులతో అణిచివేయడం సరికాదు," అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మహా న్యూస్ యాజమాన్యం, జర్నలిస్టులకు తన సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ, ప్రభుత్వాన్ని ఈ ఘటనపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

### మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన పుటం పురుషోత్తం రావును అభినందించిన కాశెట్టి కుమార్...



హైదరాబాద్, జూన్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా సర్దార్ పుటం పురుషోత్తం రావు గెలుపొందడం పట్ల మున్నూరు కాపు సంఘం తెలంగాణ సీనియర్ నాయకులు, ప్రముఖ సోషల్ వర్కర్ కాశెట్టి కుమార్ అధ్యక్షునిగా భారీ మెజార్టీతో పుటం పురుషోత్తం రావు పట్ల హర్షం వెలిబుచ్చారు. ఇదిలా ఉండగా ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన వాసాల వెంకటేశ్వర్లను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ సంఘ నాయకులు ఎన్నికల స్ఫూర్తిని చాటి చెప్పారని అన్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన పెద్ది పెంటయ్య, ఏకగ్రీవంగా ఎన్నికైన కోశాధికారి కంచి సత్యనారాయణకు కాశెట్టి కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా కాశెట్టి కుమార్ మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపు ఓటమిలు సహజమని, ఆదివారం జరిగిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాయని, క్రమశిక్షణకు మారుపేరని మున్నూరు కాపులు మరోసారి రుజువు చేశారని అన్నారు. కలిసి ఉంటే కలదు సుఖమని ఎన్నికల్లో మున్నూరు కాపుల లో ఐక్యత కొరవడినందున , తొమ్మిది సీట్ల నుంచి మూడు సీట్లు పడిపోయారని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నూతన కార్యవర్గం మున్నూరుకాపుల్లో ఐక్యతను పెంపొందించి, సంఘాన్ని బలపరిచి చట్టసభల్లో మున్నూరు కాపుల సంఖ్య పెరిగేలా చూడాలని కాశెట్టి కుమార్ హితవు పలికారు.

## మహా న్యూస్ కార్యాలయం పై దాడి హేయమైన చర్య

-పాండురంగా రెడ్డి



రంగారెడ్డి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

మహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై జరిగిన దాడిని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్రంగా ఖండించారు. "ఇది ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్య. హుందాతనం మరిచి వీధి రౌడీయిజం చేయడం ఊహించనిదని," అన్నారు. దాడికి పాల్పడిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "పత్రికా స్వేచ్ఛను అణచేందుకు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు సహించరని" హెచ్చరించారు.

### కుట్టుకోతలేని వాసెక్టమీ శిబిరానికి ప్రజల్ని ఆహ్వానించిన నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి




నాగర్‌కర్నూల్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో జూలై 2న పురుషులకు ప్రత్యేక నో స్కాల్పెల్ వాసెక్టమీ శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిబిరం ద్వారా ఎలాంటి కుట్టు లేకుండా వేగవంతంగా కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స ఉచితంగా అందించనున్నారు. శస్త్రచికిత్స కేవలం 2-5 నిమిషాల్లో పూర్తవుతుందనీ, మహిళా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భర్తలు ముందడుగు వేయాలని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. ఆర్. రఘు సూచించారు. ఆసక్తి ఉన్న వారు ఆధార్ కార్డు జిరాక్స్, సెల్ నంబర్‌తో హాజరుకావాలని కోరారు. వివరాలకు ఆసుపత్రి హెల్ప్‌డెస్క్ ఇన్‌చార్జి టి. యాదగిరిను 9014932408 నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

# పూరీని తలపించిన మహబూబ్ నగర్ వీధులు..





-కన్నుల పండుగగా సాగిన జగన్నాథుని రథయాత్ర



మహబూబ్ నగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

పాలమూరులో జగన్నాథ రథయాత్ర కన్నుల పండుగగా సాగింది .ఈ జగన్నాథ రథయాత్ర లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాధ మనోహర్ దాస్ పాల్గొన్నారు. పాలమూరులోని తిరుమల తిరుపతి దేవస్థాన కల్యాణమండపం నుంచి రథయాత్ర కన్నుల పండుగగా సాగింది . బలరాముడు,సుభద్ర, జగన్నాథులను వేద మంత్రాలతో,మేల తాళాలతో రథం మీదకు తీసుకొచ్చారు. ఆ తర్వాత భక్తుల సందర్శన అనంతరం పాలమూరులోని పురవిధులో అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అధిక సంఖ్యలో మహిళలు పురుషులు ఆట పాటలతో, భజన కార్యక్రమంలతో రథయాత్ర జై జగన్నాథ అంటూ భక్తుల నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో పాలమూరులోని ప్రముఖులు పాల్గొని వారి సందేశాన్ని భక్తులకు అందించారు. శ్రీ రాధా మనోహర్ దాస్ ఎంతో అద్భుతంగా తల్లిదండ్రులు, గురువుల గురించి చక్కగా వివరిస్తూ, తల్లి ప్రేమ గురించి చాలా బాగాచెబుతూ భక్తులలో ఉండవలసిన భక్తి బావము గురించి ఎంతో అద్భుతంగా అర్థమయ్యేలా భక్తులకు వివరించారు.

# మీడియాపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య

-మహా న్యూస్ ఛానల్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

-టీయూడబ్ల్యూజే (ఐజేయు) మఫీషియల్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ జి.శ్రీనివాస్ (పేపర్ శ్రీను)




షాద్ నగర్, జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)

మీడియా పై దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వం తక్షణమే స్పందించి దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర మఫిషియల్ కమిటీ కన్వీనర్ గుడుపల్లి శ్రీనివాస్ (పేపర్ శ్రీను )డిమాండ్ చేశారు. ఆదివారం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మహా న్యూస్ ఛానల్ పై జరిగిన దాడికి నిరసనగా షాద్ నగర్ పట్టణంలోని ముఖ్య కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు నిరంతరం పాటుపడుతుంటే వీధి రౌడీల్లా వచ్చి మీడియా ఛానళ్లపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచిన జర్నలిస్టులపై దాడులు చేయడం ఒక పిరికిపంద చర్యగా భావిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియా పై దాడులు చేయడం సరికాదని హెచ్చరించారు. ప్రభుత్వాలకు, రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా వార్తలు వస్తే న్యాయపరంగా చర్యలు తీసుకోవాలి లేదా అందుకు కౌంటర్ ఇవ్వాలే తప్ప దాడులు చేయడం సరైన సంస్కృతి కాదని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం సమాచార సేవ చేస్తున్న మీడియా రంగాలపై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై జరిగిన దాడి సంఘటనలు సభ్య సమాజంలో తలదించుకునేలా ఉన్నాయని, పత్రికా స్వేచ్ఛను హరిస్తే వాస్తవాలు వెలుగులోకి ఎలా వస్తాయని, వాస్తవాలను ప్రజలకు తెలియజేసే మీడియాపై దాడులు చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఎలక్ట్రానిక్ మీడియా షాద్ నగర్ డివిజన్ అధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ ప్రతిపక్ష హోదాలో ఉన్న నాయకులు ప్రధాన పక్షానికి మంచి సలహాలు సూచనలు ఇచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా పాటుపడాలి కానీ, వార్తా ప్రసార కథనాలను అడ్డంపెట్టుకుని మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం దాడి చేసిన వారిని పట్టుకుని తీవ్రంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని పేర్కొన్నారు. దాడులు చేసినంత మాత్రాన వాస్తవాలు బయటకు రాకుండా పోవని, నిజాలు నిర్భయంగా బయటకు వస్తాయన్న విషయాలను ప్రతిపక్ష పార్టీల నేతలు గ్రహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, జిల్లా కార్యదర్శి దన్నారం రమేష్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆకుల శ్రీనివాస్, అల్వాల దర్శన్, విష్ణు, నీరటి శివకుమార్, ఫయాజ్, ఇలియాస్, సమీ, సలీం, సాబీర్, శ్రీకాంత్, కాజా సోయల్, శ్రావణ్ గౌడ్, మహమ్మద్ రియాజ్, కార్తీక్, రమేష్, ఎక్బాల్ లు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటస్ఫూర్తికి బ్రాండ్ అంబాసిడర్ బి.ఆర్.ఎస్ పార్టీ

-స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులుఉండవు.....బి.ఆర్.ఎస్ ఒంటరిగా పోటీ

-మంత్రి సింగిరెడ్డి రంగారెడ్డి



వనపర్తి,జూన్ 29( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):

పోరాట స్ఫూర్తికి బ్రాడ్ అంబాసిడర్ కేసీఆర్ అని స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తుంది బి ఆర్ ఎస్ అని ప్రజలలో విశ్వాసం,పార్టీ పట్ల నిబద్ధత నాయకుని పట్ల విధేయత ఉన్నవారే అభ్యర్థులు.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పి.రమేష్ గౌడ్అధ్యక్షతన పట్టణ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశములో మాజీ రాష్ట గిడ్డంగుల ఛైర్మెన్,ప్రముఖ గాయకులు సాయిచంద్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారికి మౌనం పాటించి సంతాపం, నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని ఉన్న కొద్ది సమయములో చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి సాధించామని నాయకులు వార్డులో పర్యటించి మనం చేసిన అభివృద్ధి గుర్తుచేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజలు అపనమ్మకంతో ఉన్నారని ప్రజలు మళ్ళీ బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని కె.సి.ఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నిత్యం అసత్యాలు చెప్పి ప్రజలను మభ్యపెడుతే బి.ఆర్.ఎస్ పార్టీ నిత్యం నిజాలు చెప్పి అభివృద్ధి చేసి చూపిందని అన్నారు.మన హయాములో విద్య,వైద్యం,రవాణ వ్యవస్థ అయిన రోడ్ల విస్తరణ,చెరువుల పునరుద్ధరణ, ఐ.టి.టవర్, జె.ఎన్.టి.యుకాలేజ్,ఎకోపార్క్,అర్ధచంద్రాకారంలో బైపాస్, మెడికల్ కాలేజ్,మాత శిశు సంరక్షణ కేంద్రం వంటి ఉన్నత అభివృద్ధి చేశామని అన్నారు.మనం చేసిన అభివృద్ధి మరియు కాంగ్రెస్ పార్టీ 18నెలలో చేసిన అభివృద్ధి బేరీజు వేసుకొని నిర్ణయం తీసుకోవాలని ప్రజలను అభ్యర్థించాలి అని దిశా నిర్దేశం చేశారు. ప్రజలలో ఉండి ప్రజాసమస్యల పట్ల నిత్యం పోరాటం చేస్తున్న నాయకులను పార్టీ గుర్తిస్తుందని,పార్టీ పట్ల నిబద్ధత నాయకుని పట్ల విధేయత ఉన్న అభ్యర్థులను పార్టీ నిర్ణయిస్తుందని అందుకే తన చుట్టూ తిరగడం మాని ప్రజల చుట్టూ తిరగాలని సూచించారు.అదేవిధంగా ప్రతి వార్డులో ప్రజమద్దతు ఉన్న నాయకులను పార్టీలో చేర్చుకోవడానికి కృషి చేయాలని అదేవిధంగా గతములో చేసిన తప్పులను తెలుసుకున్న నాయకులను ఆదరించాలని సూచించారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ తదితరులు ఎన్నికల వ్యూహాలను వివరించారు. ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కురుమూర్తియాదవ్, విజయ్కుమార్, గంధం.పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,ఉంగ్లం. తిరుమల్, సమద్,ప్రేమ్ నాథ్ రెడ్డి,గులాం ఖాదర్ ఖాన్,స్టార్.రహీమ్,సయ్యద్.ఇమ్రాన్,జహంగీర్,న్యాయ వాది శశిభూషణ్ ,బీచ్చుపల్లి యాదవ్,జోహెబ్ హుస్సేన్, సునీల్వాల్మీకి ,సయ్యద్.జమీల్, నందిమల్ల.రమేష్,అరీఫ్,పాషా,నందిమల్ల.సుబ్బు, మంద.రాము,పెద్దముక్కల.రవి,అఖిలేందర్,బాగ్యరాజ్, కుమ్మరి.రామస్వామి,తోట.శ్రీను,మహిళానాయకురాలు నాగమోని.నాగమ్మ,సాయిలీలా ,కవితనాయక్, స్వాతితదితరులు పాల్గొన్నారు.

# మహా న్యూస్ పై దాడిని ఖండించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నేతలు..

.హైదరాబాద్,జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మహా న్యూస్ పై జరిగిన దాడిని పిసిసి అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ నేతలు మహా న్యూస్ పై దాడి విషయమై కలిసి తీవ్రంగా ఖండించారు. దాడులు పాల్గొన్న వారిని గుర్తించి ఎలా పోలీస్ అధికారులకు సూచించాలని కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛకు వివాదం కల్పిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పిసిసి అధ్యక్షున్ని కలిసి దాడిని ఖండించిన వారిలో ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ సి.రోహిన్ రెడ్డి, జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్లి లు ఉన్నారు. ఈ సందర్భంగా కాటూరి రమేష్ మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను హరించే కుట్రలు సరికాదనీ, వార్తల పట్ల అభ్యంతరాలు ఉంటే ప్రజాస్వామికంగా వ్యక్తపరచాలి తప్ప దాడులు బెదిరింపులు వంటి చర్యలకు దిగడం సరికాదనీ ఇతవు పలికారు. .ఆర్.ఎస్ మీడియా సంస్థలు కాంగ్రెస్ పార్టీపై ఇష్టారాజ్యంగా వార్తలు ప్రసారం



చేసిన సమయంలోను వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగిస్తూ, తప్పుడు వార్తలు రాసినప్పటికీ కాంగ్రెస్ నేతలు సంయమనం పాటించారు తప్ప దాడులను ప్రోత్సహించలేదనీ ఉన్నారు అన్నారు. నచ్చని మీడియా సంస్థలపై దాడులు చేసే సాంస్కృతిని బిఆర్ఎస్ మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కవింపు చర్యలకు దిగితే ప్రజా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.బిలి కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఎండి గౌస్ , పోతుల మల్లేష్ , బోదాస్ నాగార్జున, మచ్చల విష్ణు, గుంజ ఆంజనేయులు, వరికుప్పల ఈశ్వర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## 477 డ్రోన్లు, 60 క్షిపణులతో ఉక్రెయిన్‌పై రష్యా దాడి..

### అమెరికా సహాయం కోరిన జెలెన్స్కీ



కీవ్,జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఉక్రెయిన్‌పై రష్యా భారీ స్థాయిలో వైమానిక దాడికి పాల్పడింది. శనివారం రాత్రివేళ 477 డ్రోన్లు, 60 క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడిలో ఉక్రెయిన్‌కు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానం ధ్వంసమైంది. దీంతో పైలట్ మరణించాడు. ఉక్రెయిన్‌లోని ఏడు వైమానిక స్థావరాలను రష్యా లక్ష్యంగా చేసుకున్నదని ఆ దేశ అధికారులు తెలిపారు. నివాస ప్రాంతాలను కూడా రష్యా విడిచిపెట్టడం లేదని ఆరోపించారు. స్మిలాలోని ఒక నివాస భవనంపై దాడిలో ఒక బాలుడు గాయపడినట్లు వెల్లడించారు.కాగా, రష్యా తాజా దాడుల నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ అమెరికా మద్దతు, సహాయాన్ని కోరారు. 'దురాక్రమణదారుడిపై ఒత్తిడి అవసరం. అలాగే రక్షణ కూడా అవసరం' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఉక్రెయిన్ వైమానిక రక్షణను బలోపేతం చేసేందుకు అమెరికా, పాశ్చాత్య మిత్రదేశాలు తక్షణం మద్దతు ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు. అమెరికన్ రక్షణ వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉక్రెయిన్‌కు కొత్తగా ఎలాంటి సైనిక సహాయాన్ని ఆమోదించలేదు.

## కొవిడ్‌తో మరో ఇద్దరు మృతి.. ఢిల్లీలో 21కి పెరిగిన కరోనా మరణాలు..!



న్యూఢిల్లీ జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)
దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ఇద్దరు కొవిడ్‌తో మరణించారు. ఇద్దరూ ఇప్పటికే వేర్వేరు వ్యాధులబారినపడి చికిత్స పొందుతున్నారు. ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న సమయంలోనే వారికి వైరస్ సోకవడంతో పరిస్థితి విషమించింది. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ ప్రకారం.. ఢిల్లీకి చెందిన 73 సంవత్సరాల వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఆయన ఇప్పటికే మెటాస్టాటిక్ లంగ్ కార్సినోమా, అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్, బీ/ఎటల్ న్యుమోనియా, అధిక రక్తపోటుతో బాధపడుతున్నాడు. మరో వ్యక్తికి 76 సంవత్సరాలుంటాయి. అతనికి ఇప్పటికే సెప్టిక్ షాక్, మల్టిపుల్ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సిండ్రోమ్, న్యుమోనియా, డీఎం, అధిక రక్తపోటు, గుండె జబ్బులతో సెప్టిసిమియాతో బాధపడుతున్నాడు. ఇద్దరు మృతులు చికిత్స పొందుతున్న సమయంలో కొవిడ్ సోకింది. వారి పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉండగా.. తాజాగా డేటా ప్రకారం.. ఢిల్లీలో 267 కొవిడ్ యాక్టివ్ కేసులున్నాయి. ఇందులో 44 మందికి కొత్తగా పాజిటివ్‌గా తేలింది. ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి ఢిల్లీలో 3533 మంది కొవిడ్ బారినపడి కోలుకున్నారు. తాజాగా 59 మంది కోలుకున్నారు. ఇప్పటి వరకు ఢిల్లీలో 21 మంది మృతి చెందారు.


## పాకిస్థాన్ సైన్యానివి తప్పుడు ఆరోపణలు..

### తీవ్రంగా ఖండించిన భారత్



న్యూఢిల్లీ,జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)
పాకిస్థాన్ లో శనివారం జరిగిన ఆత్మాహుతి దాడి వెనుక భారత్ హస్తం ఉందని పాక్ సైన్యం చేసిన ఆరోపణలను భారత విదేశాంగ శాఖ కొట్టిపారేసింది. ఆ దాడితో తమకు సంబంధం లేదని స్పష్టం చేసింది. దాడి వెనుక తమ హస్తం ఉందంటూ పాకిస్థాన్ సైన్యం చేస్తున్నవి పూర్తిగా తప్పుడు ఆరోపణలని పేర్కొంది. భారత విదేశాంగ శాఖ ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.పాక్‌లోని ఖైబర్ పక్తుంఖ్వా ప్రావిన్స్‌లో శనివారం ఈ ఆత్మాహుతి దాడి జరిగిందని, ఈ దాడి నేపథ్యంలో భారత్‌పై నిందలు వేస్తూ పాకిస్థాన్ సైన్యం చేసిన అధికారిక ప్రకటన తమ దృష్టికి వచ్చిందని విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. పాక్ సైన్యం ప్రకటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టంచేసింది. కాగా పేలుడు పదార్థాలున్న వాహనంతో ఓ ఉగ్రవాది ఆర్మీ కాన్వాయ్‌పైకి దూసుకెళ్లాడు. దాంతో వాహనంలో భారీపేలుడు సంభవించింది. ఈ పేలుడులో 13 మంది పాక్ సైనికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పౌరులు, ప్రభుత్వాధికారులు కలిపి మరో 24 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఇదిలావుంటే.. పాకిస్థాన్‌లోని తాలిబన్ హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూపునకు చెందిన ఉసూద్-అల్-హర్బ్ ఈ పేలుడుకు బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించింది.

## గగనతలంపై ఇరాన్ ఆంక్షలు ఎత్తివేత



టెహరాన్-జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఇజ్రాయిల్‌తో తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో మూసివేసిన తమ గగనతలాన్ని అంతర్జాతీయ విమాన సర్వీసుల కోసం తిరిగి తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దేశంలోని మధ్య, పశ్చిమ ప్రాంతాల మీదుగా విమానాల రాకపోకలకు అనుమతి ఇస్తున్నట్లు ఆ దేశ రోడ్లు, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్‌తో 12 రోజుల పాటు సాగిన వైమానిక ఘర్షణల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడింది. పశ్చిమాసియాలో ఇరాన్ ఇజ్రాయిల్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. అమెరికా అండతో నెతాన్యాహు ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఆ దేశ అణు స్థావరాలపై దాడులు చేశారు. ఆ తర్వాత ఆపరేషన్ ప్రామిస్ ట్రూ పేరుతో ఇరాన్ ఇజ్రాయిల్ సైన్యంపై ప్రతీదాడులకు దిగింది. రెండు దేశాల తమ గగనతలాన్ని మూసివేశాయి. భారత్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు తన గగనతలం గుండా ఇండియన్ పౌరులను తరలించడానికి అంగీకరించింది. రెండు రోజుల తర్వాత అన్యూహంగా అమెరికా ఇరాన్ దేశంపై బాంబుల వర్షం వేసింది. ఆగ్రహించిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేని..కువైట్, ఖతార్ దేశాల్లో ఉన్న యూఎస్ ఎయిర్ బేస్‌లపై క్షిపణుల వర్షం కురిపించారు. దీంతో బిత్తరపోయిన ట్రంప్ ..ఖతర్ రాయబారంతో రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో గల్ఫ్ యుద్ధం ముగిసిపోయింది.

## ఫ్రాన్స్‌లో బహిరంగ ధూమపానం నిషేధం




పారిస్-జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఫ్రాన్స్‌లోని బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధించబడింది. ఉల్లంఘించిన వారికి 700 యూరోల జరిమానా విధించబడుతుందని తెలిపింది. పార్కులు, క్రీడా వేదికలు, బీచ్‌లు, బస్ స్టాప్‌లు, పాఠశాలలు, పిల్లలు ఉండే ప్రదేశాలలో ధూమపానం నిషేధిస్తున్నట్లు ప్రభుత్వం శనివారం అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ చట్టం ఆదివారం నుండి అమలులోకి వచ్చింది. అయితే ఎలక్ట్రానిక్ సిగరెట్లకు నిషేధం వర్తించదు. బార్‌లు మరియు రెస్టారెంట్‌లపై ఎటువంటి నిషేధం లేదు. బీచ్‌లో పొగ నుండి పిల్లలను రక్షించడానికి ఈ నిషేధం విధించబడిందని అధికారులు తెలిపారు. పాఠశాలలు, స్విమ్మింగ్ పూల్స్, లైబ్రరీలు, మైనర్లు ఉండే ఇతర ప్రదేశాల నుండి 10 మీటర్ల లోపల ప్రజలు ధూమపానం చేయకూడదు. ఈ ప్రాంతాల్లో ధూమపానం చేయడానికి కనీస దూరాన్ని రాబోయే రోజుల్లో ప్రకటిస్తామని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. అటువంటి ప్రాంతాలను గుర్తించడానికి ఉపయోగించే గుర్తును కూడా విడుదల చేస్తామని మంత్రిత్వ శాఖ తెలిపింది. నిషేధాన్ని ఉల్లంఘించిన వారికి 135 యూరోలు నుండి గరిష్టంగా 700 యూరోల వరకు జరిమానా విధిస్తామని పేర్కొంది. కేఫ్ టెర్రస్‌లపై ధూమపానం చేయడానికి అనుమతి కొనసాగడాన్ని నేషనల్ కమిటీ అగైన్స్ట్ స్మోకింగ్(సిఎన్సిటి) విమర్శించింది. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానంపై నిషేధం స్వాగతించదగినదే కానీ చట్టం సరిపోదని సిఎన్సిటి నాయకత్వం తెలిపింది.

# దేశంలోనే ఏఐ డిజిటల్ హైవే అందుబాటులోకి..!

### దీని ప్రత్యేకతలేంటో తెలుసా..?

న్యూఢిల్లీ-జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)
భారత జాతీయ రహదారుల రూపు మారిపోతున్నది. ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం కసరత్తు చేస్తున్నది. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఉపయోగించబోతున్నది. వాహనదారుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణను ప్రధాన లక్ష్యంగా దేశంలో తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ATMS) ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఢిల్లీ-గురుగ్రామ్‌లను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ స్మార్ట్ వ్యవస్థను ప్రారంభించడంతో.. ఈ రహదారి దేశంలో తొలి ఆధారిత డిజిటల్ హైవేగా గుర్తింపు పొందింది. ఈ అత్యాధునిక వ్యవస్థ 14 రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించగలదు. సీటు బెల్ట్ లేకపోవడం, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించడం, అధిక వేగంతో ప్రయాణించడాన్ని తక్షణమే గుర్తిస్తుంది. స్మార్ట్ కెమెరాలు వాహనాల వివరాలను తక్షణమే ఎన్ఐసీ



ఈ-చలాన్ పోర్టల్, సంబంధిత పోలీసులకు పంపిస్తుంది. దాంతో మానవ జోక్యం లేకుండానే ఆటోమేటిక్‌గా చలాన్స్ జారీ అవుతాయి. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (NHAI) మార్గదర్శకాలకు అనుగుణంగా ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (IHMCL) ఈ వ్యవస్థను అభివృద్ధి చేసింది. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, ఎన్‌హెచ్-48పై మొత్తం 56.46 కిలోమీటర్ల పొడవునా ఈ సిస్టమ్ అమలులో ఉంది. ప్రతి కిలోమీటరుకు ఒకటి చొప్పున 110 హై-రిజల్యూషన్ PTZ కెమెరాలు అమర్చారు. ఇవి 24 గంటలూ రహదారి పరిస్థితులను పర్యవేక్షిస్తాయి. ఈ వ్యవస్థకు కేంద్ర కంట్రోల్ రూమ్ ఒక డిజిటల్ బ్రెయిన్ లా పనిచేస్తుంది. ప్రమాదాలు, పొగమంచు, అడ్డంకులు, జంతువుల ప్రవేశం తదితర అంశాలను ఇది వెంటనే గుర్తించి సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తుంది. డిజిటల్ డిస్‌ప్లే బోర్డుల ద్వారా ప్రయాణికులకు అవసరమైన సమాచారాన్ని అందిస్తుంది.